

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 13 సెప్టంబర్ 2024


# డంపు యార్డుల్లో...

## బయో మైనింగ్ పనులు వేగవంతం చేయాలి

- విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి.
- మోడల్ స్కూల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి.
- ఇస్మాయిల్ ఖాన్ పేట్, గుడ్ల మాచనూర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో కలెక్టర్ పర్యటన.







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కంది ,హత్నూర మండలాలలో కలెక్టర్ క్రాంతి వల్లూరు,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు కలిసి పర్యటించారు.మొదటగా ఇస్మాయిల్ ఖాన్ పెట్ లో డంప్ యార్డు పై గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో డంప్ యార్డు ను కలెక్టర్ పరిశీలించారు. డంపు యార్డులో చెత్త బయట వేయకుండా బయో మైనింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పురపాలక శాఖతో సృష్టి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చేసుకున్న ఒప్పందం మేరకు వర్షాలు తగ్గుముఖం పట్టగానే బయోమైనింగ్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రోజుకు 1500 మెట్రిక్ టన్నుల చెత్తను చేసేలా ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.


వివరాలు 2లో


# నేలరాలిన... ఎర్రమందారం..!

- మార్క్సిస్ట మహోపాధ్యాయుడు సీతారాం ఏచూరి మార్క్సిస్టు గని అనారోగ్యంతో మృతి
- గొప్ప ఆదర్శనేతను కోల్పోయిన దేశం
- దేశ రాజకీయాలకు తీరని లోటు

ఘనంగా జోహార్లు అర్పించిన సిఐటియు

సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య



పటాన్ చెరు మేజర్ న్యూస్ : మార్క్సిస్టు మహాయోధుడు సీతారాం ఏచూరి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య అన్నారు. గురువారం అనారోగ్యంతో ఢిల్లీలో సిపిఐ ఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణించడం జరిగింది. మండలంలోని పాశమైలారంలోని పారిశ్రామిక వాడలో గల పరిశ్రమలో జరిగిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.


వివరాలు 2లో


## మైనర్ బాలిక అత్యాచారం, హత్య

# నిందితునికి మరణ శిక్ష

27 సంవత్సరాల తరువాత జిల్లాలో

మరణ శిక్ష విధించడం ఇదే తొలిసారి..

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




పటాన్ చెరు మేజర్ న్యూస్ : మైనర్ బాలిక అత్యాచారం, హత్య కేసులో నిందితునికి మరణ శిక్ష. విధించడం జరిగిందని 27 సంవత్సరాల తరువాత జిల్లాలో మరణ శిక్ష విధించడం ఇదే తొలిసారి అని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్ తెలిపారు.నేరం సంఖ్య: 238/2023 యూ/ సెక్షన్ 363, 376ఎబి 302 ఐపీసీ సెక్షన్ 5(%శ్రీ%)(4) ఆర్ డబ్లు 6 ఆఫ్ పోస్కో మరియు 3((2)(వి) ఎస్సీ ఎస్టీ యాక్ట్, బి.డి.యల్ భానూర్ పోలీసు స్టేషన్: ఫిర్యాది చింతల శ్రీనివాస రావు, ఆదిత్రి కంస్ట్రక్చన్ కంపనీ నందు లేబర్ మేస్త్రి గా పనిచేస్తున్నాడు. ఇతని వద్ద పనిచేసే శంకర్, అతని భార్య ఉమాదేవి లను తేదీ: 16-10-2023 నాడు చైతన్య కంపెనీ లోకి పనికి పంపించగా వీరి మనుమరాలు 5 సంవత్సరాలును సెక్యూరిటీ గార్డ్ వద్ద ఉంచి, చైతన్య కంపెనీలోనికి పనికి వెళ్ళగా. వీరి లేబర్ రూమ్ ప్రక్క రూంలో ఉండే,


వివరాలు 2లో


## వినాయక నిమజ్జనాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

సిపి అనురాధ

- ప్రతినెల యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించాలి.
- రోడ్డు ప్రమాదాల కేసులలో ఆన్లైన్ దాటాను త్వరగా పూర్తి.చేయాలి.
- అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి.
- వినాయక శోభ యాత్రలో డి జే లు అనుమతి%శీ%చరాదు.
- చెరువులను,కుంటలను సందర్శించాలి




వివరాలు 4లో


## రాజి మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలి

- నేషనల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి





వివరాలు 5లో


## గంజాయి పట్టివేత ఇద్దరు అరెస్ట్

కేసు నమోదు చేసిన పోలీసులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు మల్లన్న బస్తీలో 750 గ్రాముల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు గురువారం మల్లన్న బస్తీలో తనిఖీలు నిర్వహించి ఇద్దరు యువకులు యశ్వంత్ రెడ్డి, మల్లికార్జున్ నుంచి 750 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా మంచిర్యాల జిల్లా కాటన్ పల్లి కి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. క్లోజ్ టీం రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. గంజాయి క్రయ విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. నిందితులపై కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో ఎస్ ఐ దశరథ్, క్లూస్ టీం చిట్టిబాబు, హెడ్ కానిస్టేబుల్ మల్లేశం,సౌమ్య నాయక్,కానిస్టేబుల్ అశోక్, సంజీవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### మైనర్ బాలిక అత్యాచారం, హత్య

# నిందితునికి మరణ శిక్ష

మొదటి పేజీ తరువాయి

నేరస్తుడు గఫాఫర్ తేది:16.10.2023 నాడు పనికి వెళ్ళకుండా మద్యం సేవించి తిరుగుతుండగా సుమారు 11.00 గంటల సమయంలో సెక్యూరిటీ గార్డ్ వద్ద పాప కనిపించగా అట్టి పాప తనకు తెలిసిన పాప అని కూల్ డ్రింక్ తాగించి తీసుకొని వస్తానని చెప్పి తీసుకొని మద్యం కలిపిన కూల్ డ్రింక్ తాగించి పత్తి చేనులోకి తీసుకొని వెళ్ళి పాపపై అత్యాచారం చేసి ఎవరికైనా చెబుతుందేమోనన్న ఉద్దేశంతో పాపను చంపివేసినాడు. తర్వాత పాపను అక్కడే పత్తి చేనులోనే వదిలేసి తాను అక్కడినుంచి వచ్చేసినట్లుగా మాకు తెలిపినాడు, పాపను కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసి, చంపి వేసిన గఫాఫర్ పై తగు చర్య గురించి దరఖాస్తు చేయగా. కేసు నమోదు చేసిన అప్పటి యస్.హెచ్.ఒ రవీందర్ రెడ్డి ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేయగా, దర్యాప్తు పూర్తి చేయగా, ఎస్సీ ఎస్టీ సెక్షన్ నందు ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసిన డియస్పి పురుషోత్తం రెడ్డి చార్జ్ షీట్ దాఖలు చేయగా కేసు పూర్వపరాలను విన్న స్పెషల్ పోక్సో జడ్జ్ జయంతి , నిందితునికి చనిపోయెంత వరకు ఉరి తీయాలని తీర్పునిచ్చారు. బాధితురాలి రక్త సంభందికులకు 10 లక్షల నష్ట పరిహారం ఇవ్వవలసిందిగా న్యాయస్థానం ఆదేశించడం జరిగింది. ఇట్టి కేసును ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి హై కోర్ట్ కు వెళ్ళి స్పీడ్ ట్రయల్ గురించి అనుమతి తీసుకొని కేవలం 11 నెలలలో నిందితునికి ఉరి శిక్ష పడేలా చేయడం జరిగింది.నిందితుని వివరాలు: గఫాఫర్ అలీ తండ్రి, రజాక్ మియా, వయస్సు: 56 సంవత్సరాలు, నివాసం: సికిందర్ తాలుక, జమోయి జిల్లా, బీహార్ రాష్ట్రం.నిందితునికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులు అదనపు ఎస్పీ సంజీవ రావు, అశోక్, అప్పటి యస్.హెచ్.ఒ రవీందర్ రెడ్డి ఇన్స్పెక్టర్ బిడియల్ భానూర్, ఇన్వెస్టిగేషన్ అధికారులు పురుషోత్తం రెడ్డి, పి.పి.లు అనంత రావ్ కులకర్ణి మరియు కృష్ణ, భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ సౌజన్య, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, రఫీక్, సీత నాయక్, కోర్ట్ లైజనింగ్ అధికారి కె. సత్యనారాయణ ఎస్ఐ. డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ బి. రమేష్ గార్లను ఎస్పీ అభినందించారు.

# డంపు యార్డుల్లో...

## బయో మైనింగ్ పనులు వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సంవత్సరం డిసెంబర్ నెల వరకు బయో మైనింగ్ ప్లాంటు అందుబాటులోకి రానున్నట్లు కలెక్టర్ తెలిపారు.అనంతరం ఇస్మాయిల్ ఖాన్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ,అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాల ను కలెక్టర్ తనిఖీ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న విద్యార్థులకు భవిష్యత్తు లో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇటీవల వచ్చిన డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్త వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ప్రతి రోజు డ్రై డే కార్యక్రమంలో భాగంగా జ్వర సర్వే నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. , అంగన్వాడి కేంద్రంలో కొత్తగా చేరిన పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రం ద్వారా బాలింతలు గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలో ఎలాంటి లోపం లేకుండా పోషకాహారం అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల పిల్లలతో కలెక్టర్ మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం హత్నూర మండలం గుండ్లమాచనూర్, మోడల్ స్కూల్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో మొక్కలు నాటారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు దేవదాసు , పర్వీన్ షేక్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేలరాలిన...
# ఎర్రమందారం..!

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా వారి కుటుంబానికి తీవ్ర సంతాపం తెలియజేశారు. రాజయ్య మాట్లాడుతూ ఏచూరి మరణించడం విచారకరమని అన్నారు , దేశ రాజకీయాలలో ఒక ఆదర్శ నేతను కోల్పోయామని అన్నారు. సీతారాం ఏచూరి భారత రాజకీయాలలో ఆదర్శ ప్రాయుడని అన్నారు, నిత్యం ప్రజల కోసమే పరితపించే వ్యక్తి అన్నారు, సిద్ధాంతం కోసం నిలబడిన మహొన్నతమైన వ్యక్తి అని కొనియాడారు, విద్యార్థి దశనుంచే పోరాటాలలో పాల్గొన్న మహొన్నత వ్యక్తి అని అన్నారు. సిద్ధాంత మేధావి గని అని ఆయన అన్నారు, రాజ్యసభ సభ్యుడుగా కూడా పని చేయడం జరిగిందని అన్నారు. భారతదేశ రాజకీయాలలో మంచి వ్యక్తిని కోల్పోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ సంతోష్ కుమార్ గౌడ్, రాజశేఖర్, సుజిత్, కిరణ్, రాజు, శ్రీకాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### మెదక్ జిల్లా బిసిసంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్

తూప్రాన్ మేజర్ న్యూస్ : కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ కుల గణన చేపట్టాలంటూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న పోరాటం ఫలించింది. కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై హైకోర్టుకు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన పూర్తి చేసేందుకు.. 2 నుంచి 3 నెలల సమయం పడుతుందని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది.



సీజే అలోక్ ఆరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్‌కు తెలంగాణ అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి ఈ విషయం తెలియజేశారు. తదుపరి తీర్పును 3 నెలలకు వాయిదా వేసింది. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ పిటిషన్ వేశారు. బీసీల గణన పూర్తయ్యే వరకు తెలంగాణలో జెడ్పీటీసీలు, ఎంపీటీసీలకు ఎన్నికలు నిర్వహించవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయవద్దని స్టేట్ ఈసీకి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వినాయక చవితి సంబరాలు

జిన్నారం మేజర్ న్యూస్:శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వినాయక చవితి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో వినాయక చవితి సందర్భంగా శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో గణనాదుడిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. అన్నదానం అనంతరం ఘనంగా గణనాదుడిని నిమజ్జన కార్యక్రమం చేసారు.ఈ కార్యక్రమంలో శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వ్యవస్థాపకుడు కొత్వల్ హరికృష్ణ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, గుండ్ల మహేందర్ రెడ్డి, ఉదయ భాస్కర్ రెడ్డి, ప్రభు కుమార్, సింహాచలం, పాఠశాల సిబ్బంది, తదితరులు హాజరైయ్యారు.



# బాలాజీ నగర్ గణేశుడిని దర్శించుకున్న సిఐ ఏ.గంగాధర్

### కౌన్సిలర్ వి.వేణుపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు

జిన్నారం మేజర్ న్యూస్:మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బాలాజీ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని కౌన్సిలర్ వి.వేణు పాల్ రెడ్డి, సిఐ గంగాధర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.



# మండల స్థాయి ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కొల్చారం మేజర్ న్యూస్. : మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు బుధవారము మరియు గురువారము రెండు రోజులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆట పోటీలు జరిగినవి.మండల స్థాయిలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఆట పోటీల్లో పాల్గొన్నారు, మంచి ప్రతిభ కనబరచిన విద్యార్థులను జిల్లా స్థాయి లో పాల్గొనుటకు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసారు,ఈ రెండు రోజులు విద్యార్థిని విద్యార్థులకు బోజనాలు

# పెద్ద చెరువు వినాయక నిమజ్జనానికి పరిశీలిస్తున్న...

### తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ





తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సామరస్య వాతావరణం లో నిమజ్జనాన్ని పూర్తి చేసుకున్నటకు పెద్ద చెరువు కట్ట వద్ద నిమజ్జనానికి అనువైన స్థలాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, ఆధ్వర్యంలో పరిశీలించారు వినాయక నిమజ్జనం పరిశీలనకు ముఖ్య అతిథిగా డీఎస్పీ వెంకటరెడ్డి పెద్ద చెరువు కట్టను పరిశీలించి వినాయక నిమజ్జనానికి పలు సూచనలు చేశారు, సిఐ రంగకృష్ణ ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎస్ఐ శివానందం, తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ కాజా మొయిజుద్దీన్ కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా ,రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉమర్ నాగరాజు గౌడ్, అనిల్ కుమార్, మున్సిపల్ మేనేజర్ రఘువరన్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు,

**PUBLIC NOTICE**

The General public is hereby informed that, my client Sri. Kankuntla Srikanth S/o. Kankuntla Narsimlu is the absolute owner and possessor of all that an Existing House bearing M.C. No.3-5-35/Part (Western Side), with Assessment No.1114006792, Constructed plinth area R.C.C 600.00 Sq.Fts., and Open area 190.00 Sq.Fts., and total area of the Plot is 790.00 Sq.Fts., or 87.77 Sq.Yds., or 73.38 Sq.Mtrs., Situated at Rachannapet, Zaheerabad Town & Mandal, Sangareddy District having acquire the same house property from his father vide Regd. Gift Deed No. 5855 of 2024, dated 21-08-2024 and the same document was properly executed and registered before the office of the Sub-Registrar, Zaheerabad. My client is further informed that now my client going to obtained loan from Au Small Finance Bank, Zaheerabad Branch in respect of the above house property and in this regard my client declare that his father Sri. Kankuntla Narsimlu having only legal heirs i.e. 1. Smt. Kankuntla Laxmi (wife), 2. My client i.e. Sri. Kankuntla Srikanth, 3. Sri. Kankuntla Naveen and the above legal heirs not having any objection for the above loan. My client further inform that any other person or persons having any interest or objections with regard above transaction in respect of the above house property, they will contact to my client counsel within 7 days from the date of publication and take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no party claims objections disputed in respect of above said house property.

SCHEDULE OF PROPERTY

all that an Existing House bearing M.C. No.3-5-35/Part (Western Side), with Assessment No.1114006792, Constructed plinth area R.C.C 600.00 Sq.Fts., and Open area 190.00 Sq.Fts., and total area of the Plot is 790.00 Sq.Fts., or 87.77 Sq.Yds., or 73.38 Sq.Mtrs., Situated at Rachannapet, Zaheerabad Town & Mandal, Sangareddy District and bounded on: East By : Remaining H.No.3-5-35/Part (Eastern Side) West By : Road, North By : Open Plot, South By : House of Dattu

Sd/- **Muqthar Ahamed,** *B.A., LL.B,*
Advocate, H.No.5-3-195/1, Shanthi Nagar, Zaheerabad Town, Sangareddy District-502220, Cell No. 9948035652.

# అందరి సహకారంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యం

**మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి**
**సమస్యలపై దద్దరిల్లిన సర్వసభ్య సమావేశం**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ తాత్కాలిక కార్యాలయంలో చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. 6 కోట్ల 80 లక్షల అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అనంతరం జరిగిన సభలో.. సభ్యులు పలు సమస్యలను లేవనెత్తారు. 15వ వార్డులో పందులు కుక్కల బెడదతో స్థానికులు ఇబ్బందులు నాలుగు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్నారని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మూడో వార్డ్ కౌన్సిలర్ కోరిక మేరకు వైకుంఠధామం నిర్మాణానికి 50 లక్షల రూపాయలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఒకటో వార్డులో 19 లక్షలను కేటాయింపులు చేయడంపై పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశ్రామికవాడలో లోకల్ వాటర్ సమస్య తీవ్రంగా ఉందని కౌన్సిలర్ సభ దృష్టికి తీసుకువచ్చారు. 48 గంటలలో అన్ని వార్డులలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా పారిశ్రామిక వాడ ఎగ్రిచ్ జోన్ లో పారిశ్రామిక ప్రతినిధులు అన్ని రకాల టాక్స్ లను కడుతున్న స్థానికంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తనను కోరినట్లు అనిల్ కుమార్ రెడ్డి సభలో ప్రస్తావించారు. రెండో వార్డ్ బీసీ కాలనీలో సమస్యల పరిష్కారానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని కౌన్సిలర్ గోపాలమ్మ సభలో విజ్ఞప్తి చేశారు. మిషన్ భగీరథ పనులపై కౌన్సిలర్ హనుమంత్ రెడ్డి అసనం వ్యక్తం చేశారు. రోడ్లు అధ్వాన్నంగా మారాయని ఇంజనీరింగ్ విభాగం అధికారుల తీరుపై పలువురు సభ్యులు మండిపడ్డారు. చివరగా చైర్ పర్సన్ రోజా బాల్రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇంజనీరింగ్ మిషన్ భగీరథ అధికారులను ప్రజా సమస్యల పరిష్కారంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పైప్లైన్ పనులను పూర్తి చేయాలన్నారు. కుక్కల నివారణకు స్టెరిలైజేషన్ ప్రక్రియకు సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు. ప్రతి ఒక్కరి సహకారంతో మునిసిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ మంగతాయారు, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, ఆర్వో టి. నర్సింలు, మేనేజర్ నిర్మల రెడ్డి, ఇంజనీరింగ్ ఏఈ కిష్టయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి పవన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ, మిషన్ భగీరథ ఎఈ శ్రీనివాస్, ఆయా శాఖల సిబ్బంది మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# గెలుపు ఓటములు సహజం

**మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



పాపన్నపేట మేజర్ న్యూస్: నేటి ఓటమి రేపటి విజయానికి నాంది అని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో గురువారం జరిగిన ఎసీఎఫ్ క్రీడల బహుమతి ప్రధాన ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతు ఆటల్లో ఓడిన విద్యార్థులు పట్టు వదలకుండా విజయం కోసం కృషి చేయాలని,ఎప్పుడు కూడా తమ లక్ష్యాన్ని మధ్యలో విడిచిపెట్ట వద్దని సూచించారు. నిరంతర శ్రమతో సమాంతర రేఖలను కూడా కలుపొచ్చని చెప్పారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు అర్కెల గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని, పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో వడ్డించారు. మాజీ కాంగ్రెస్ నాయకులు రాజు,రాజశేఖర్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనార్ధన్ రెడ్డి, విక్కివినోద, ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,శ్రీకాంతప్ప,ఆకుల శ్రీ ను, ఆవుల గోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గౌస్,డీలర్ శ్రీను, నరేందర్ గౌడ్,నిరలాక్షప్ప, రాంరెడ్డి, హెచ్ఎం మహేశ్వర్,టీచర్లు నాగరాజు,అంజాగౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం ఉపయోగకరం

**తాటి గీత కార్మికులకు కాటమయ్య సేఫ్టీ కిట్స్ వినియోగంపై శిక్షణ.**
**సేఫ్టీ కిడ్స్ వినియోగం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువ**
**–జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్.**





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : కాటమయ్య సేఫ్టీ కిట్స్ వినియోగించడం వల్ల గీత కార్మికులు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్ అన్నారు. గురువారం జిల్లాలోని 41 మంది గీత కార్మికులకు సుల్తాన్పూర్ సమీపంలో కొర్పోల్ రోడ్డులో కాటమయ్య సేఫ్టీ కిట్స్ వినియోగంపై శిక్షణ కార్యక్రమాన్ని ఎక్సైజ్ శాఖ,బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గీత కార్మికులు తాటి చెట్లపై నుండి పడి ఎంతోమంది మరణిస్తున్నారని అలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు కాటమయ్య సేఫ్టీ కిడ్స్ ఉపయోగపడతాయన్నారు.ఈ సేఫ్టీ కిట్స్ తాటి చెట్లు ఎక్కినప్పుడు కింద పడకుండా మోపు జారకుండా ఉండేందుకు దృఢమైన బెల్ట్ తాడు, మూడు క్లిప్పులు ఉంటాయన్నారు గతంలో మోకుజారి కిందపడి ఎంతోమంది గీత కార్మికులు చనిపోయారని, కొంతమంది కాళ్లు చేతులు విరిగిపోయాయి, గీత పని వృత్తికి దూరమయ్యారని అలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఉపయోగపడతాయన్నారు.ఈ సందర్భంగా గీత కార్మికులు కు సెఫ్టిక్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గీత కార్మికులు చెట్లు ఎక్కే సమయంలో కాటమయ్య సేఫ్టీ కిట్లును వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అప్కారి శాఖ సూపర్డెంట్ మాణమ్మ, జోగిపేట సిఐ సాగర్ రెడ్డి, జిల్లా కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు ఆసన్న గౌడ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగారెడ్డి,వసంత్ గౌడ్ రవీందర్ గౌడ్, విట్టల్ గౌడ్ ఇతర నాయకులు, సహాయ వెనుకబడిన తరగతులు అభివృద్ధి అధికారులు, అమర జ్యోతి,భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సు–కారు ఢీకొని ఒకరికి గాయాలు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ఆర్టీసి బస్సు–కారు ఢీకొని ఒకరికి గాయాలైన సంఘటన పెద్దశంకరంపేటలో 161వ జాతీయ ప్రధాన రహదారి దర్గా వద్ద గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. హైదరాబాద్ వైపు నుండి పిట్లం వైపు వెల్తున్న ఆర్టీసి బస్సు పెద్దశంకరంపేట నుండి కట్టెల వెంకటాపూర్ దర్గా వైపు వెల్తున్న కారును ఢీ కొట్టింది. ఈ సంఘటనలో కారు నడిపిస్తున్న డాక్టర్ అజ్మీర్కు గాయాలయ్యాయి. అతడిని పేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బస్సులో ఉన్న కండక్టర్కు స్వల్పగాయాలయ్యాయి. ఏఎస్ఐ సునీత సంఘటనాస్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

రామయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండల కేంద్రంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గురువారం నాడు పర్యటించారు. స్థానిక ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మైనంపల్లి పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు బాగా పండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు పల్లె రామచందర్ గౌడ్,, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, నాయకులు కూర అంజయ్య గుప్తా ఎనిశెట్టి సంతోష్ కుమార్ ఎనిశెట్టి అశోక్ , తోట కిరణ్ యాద నాగరాజు కొవ్వూరి లక్ష్మణ్ తోట ప్రవీణ్ కూర సురేష్ కందుకూరి శ్రీనివాస్, పబ్బ చంద్రం చొల్లేటి రాజు శ్రీనివాస్ సుంకుజు దామోదర్, చింతల స్వామి,ఆర్యవైశ్య సంఘం నాయకులు పల్లెర్ల రమేష్, తోట గగన్ , భగవద్గీత సంగం నాయకులు కూర అంజయ్య, తొడుపునూరి చంద్రమౌళి, పల్లెర్ల రామలింగం, గుండు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ
# వేడుకలను పక్కాగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మేజర్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ఈ నెల 17 వ తేదీన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా.. అందుకు ఏర్పాట్లను ఎక్కాగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న జరగబోయే లితెలంగాణ ప్రజాపాలన దినోత్సవలి వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదీన మన జిల్లా లో జరిగే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కే .కేశవరావు, (అడ్వైజర్ టు గవర్నమెంట్) రానున్నట్లు తెలిపారు. ఆ రోజున అన్ని పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఉదయం 9:30 గంటల వరకు జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు.అలాగే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం పది గంటలకు ముఖ్య అతిధి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం , ముఖ్యఅతిథి సందేశం, పోలీసుల గౌరవ వందనం స్వీకరణ, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు కార్యక్రమాలు ఉంటాయని అందుకు గాను మినట్ టూ మినట్ ప్రోగ్రామ్ షెడ్యూల్ తయారు చేసుకొనితగిన ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

# విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడం అభినందనీయం



అల్లాదుర్గం,దమేజర్ న్యూస్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ పేరును హైదరాబాద్ కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టడం అభినందనీయమని అప్పాజిపల్లి రజక సంఘం అధ్యక్షుడు చాకలి దుర్గయ్య అన్నారు. సంఘం ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా చిత్రాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దుర్గయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో దొరల అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పేదలకు భూముల హక్కులు కల్పించడంతో పాటు, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు భూసంస్కరణలు అమలు చేశారని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు గుర్తుండేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక వీర వనిత కొత్త తరం మహిళలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత బలరం, రజక సంఘం ప్రతినిధులు సాయిలు, రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను దర్శించుకున్న రాష్ట్ర కార్మిక నాయకులు

## వి.వరప్రసాద్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గణేష్ నవరాత్రులు కన్నుల పండువగా సాగుతున్నాయి. జ్యోతినగర్'లో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద నిర్వాహకులు చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. 6వ వార్డు బాలాజీ నగర్'లో ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి,అనిల్ రెడ్డి'ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీహారిక , ప్రత్యూష , రాజశేఖర్ రెడ్డి , సాయి తేజ , జాకీర్ , రూపేష్ , సతీష్, బాలాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట పట్టణంలోని 3వ వార్డ్‌కు చెందిన చర్చి పాస్టర్ మత్తయి భార్య సువార్త గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రోజున మృతి చెందగా స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు మృత దేహానికి నివాళ్లు అర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చారు. 24 వ వార్డు కు చెందిన వీరబతిని జనార్ధన్ తండ్రి భూమయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి , వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 1 వ వార్డు లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగ హన్మంత రెడ్డి తల్లి రాజవ్వ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించడం తో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిద్ధిపేట రూరల్ మండలం చిన్న గుండవెల్లి గ్రామానికి చెందిన కోటగిరి మహేష్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించడం తో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అక్రమంగా వెంచర్లు చేస్తే కఠిన చర్యలు తప్పవు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్నటువంటి నాంచార్ పల్లి గ్రామపంచాయతీలో ఉన్న అక్రమ వెంచర్ యొక్క హద్దురాళ్ళను , పొన్నాల ఊర చెరువు పక్కన గల ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలో అక్రమ వెంచర్ లోని ప్రహరీ గోడను మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ ఆదేశానుసారం గురువారం రోజున టి పి ఓ దేవరాజ్ సిబ్బంది తో కలిపి తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో, సుడా పరిధిలో బఫర్ జోన్ మరియు ఎఫ్ టి ఎల్ లలో ఎలాంటి నిర్మాణాలు గానీ, అక్రమ వెంచర్లు గాని వేయకూడదని హెచ్చరించారు. అనుమతులు లేకుండా వేసినట్లైతే తప్పకుండా వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. సిద్దిపేట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న గృహ యజమానులు తప్పనిసరిగా అనుమతులు తీసుకొని నిర్మించాలని , నిబంధనలకు అనుగుణంగా నిర్మించాలనీ సూచించారు.

# వినాయక నిమజ్జనాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

## సిపి అనురాధ

- శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో వినాయక శోభయాత్ర నిర్వహించాలి.
- ప్రతినెల యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించాలి.
- రోడ్డు ప్రమాదాల కేసులలో ఆన్లైన్ డాటాను త్వరగా పూర్తి.చేయాలి.
- గంజాయి,దొంగతనాల కేసులలో అరెస్టయిన వారిపై షీట్స్ ఓపెన్ చేయాలి.
- సైబర్ నేరాలలో పెండింగ్ ఉన్న దరఖాస్తులపై కేసులు నమోదు చేయాలి.
- అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి.
- వినాయక శోభ యాత్రలో డి జే లు అనుమతి%శీ%చరాదు.
- చెరువులను,కుంటలను సందర్శించాలి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని సిపి అనురాధ అన్నారు. జిల్లాలో ఉన్న పోలీసు అధికారులతో కమిషనర్ కార్యాలయంలో గురువారం రోజున సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.ప్రతి చెరువు కుంటల వద్ద ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

వినాయక నిమజ్జనం శోభయాత్ర రూట్ మ్యాప్ వెళ్లే రూటును ప్రతి అధికారి సందర్శించాలన్నారు. వినాయక నిమజ్జనం జరిగే చెరువులను కుంటలను తప్పకుండా సందర్శించాలని తెలిపారు. నిమజ్జనం జరిగే మూడు రోజులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలెవరూ సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దనీ కోరారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలనీ సూచించారు. వినాయక శోభయాత్రలో డీజే లను అనుమతించవద్దన్నారు. వినాయక మండపాల ఆర్గనైజర్లు మరియు కార్యవర్గ సభ్యులతో నిమజ్జన కార్యక్రమం గురించి మరియు నిమజ్జన కార్యక్రమానికి పోలీసులు తీసుకుంటున్న చర్యల గురించి తెలియపరచాలని సూచించారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా మజీద్ ల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 28 న జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున ఇప్పటికే ఐడెంటిఫై చేసిన కేసులలో కక్షిదారులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి ఎక్కువ కేసులు డిస్పోజల్ చేయాలని అన్నారు. సైబర్ నేరాలలో పెండింగ్ ఉన్న దరఖాస్తులపై వెంటనే కేసులు నమోదు చేయాలని తెలిపారు. గంజాయి మరియు దొంగతనాల కేసులలో అరెస్టు చేసిన నిందితులపై షీట్స్ ఓపెన్ చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల కేసులలో ఆన్లైన్ డాటా ను త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ అభయ యాప్/ మై ఆటో సేఫ్ గురించి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించి అభయ్ యాప్ త్వరగా స్టిక్కరింగ్ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిద్దిపేట గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లకు సూచించారు. ప్రతినెల యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సీసీటీఎన్ఎస్ డాటా సెవెన్ ఇంటిగ్రేడ్ ఫామ్స్ ను ఏ రోజుకు ఆ రోజు అప్డేట్ చేయాలని, ఉన్నతాధికారులు ఈ డాటాను అనుసరించి పోలీస్ స్టేషన్లకు ర్యాంకులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏ ఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, రవీందర్, యాదగిరి, శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, కమలాకర్, ఇన్స్పెక్టర్లు / సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుడికి సేవలో బిఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ యాదవ్ మరియు వారి సతీమణి లక్ష్మి

## రాయికోడ్ మండల బిఆర్ఎస్ యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ యాదవ్ వారి సతిమని ప్రవళిక



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని సిరూర్ గ్రామంలో బాల వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలను అందిస్తున్న సందర్భంగా పూజను బిఆర్ఎస్ యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ యాదవ్ మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నల్లవల్లి మోహన్ యాదవ్ వారి కుటుంబ సమేతంగా గణనాథుడికి పూజలో పాల్గొని ఉరువడా అంత గ్రామంలో ప్రజలకు ఏ అడ్డంకులు ఏ వ్యాధులు ప్రబలకుండా సుఖ సంతోషాలతో ఉండాలని వెడుకున్నటు వారు తెలిపారు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కుల మత బేధం లేకుండా ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలకు ఉండాలని మరియు జీవించాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో బాలగణేష్ యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజలు

## నిర్వహించిన అంబికా శివకుమార్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని సిరూర్ గ్రామంలో హన్ మాన్ మందిరం దగ్గర ప్రతిష్టాపించిన వినాయకునికి ఐదవ రోజు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన అంబిక శివ మరియు పుట్టీ లక్ష్మణ్ పుట్టి లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు వినాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామ ప్రజలపై ఉండాలని కులమతాలకు అతీతంగా అన్నదమ్ముల వలె అందరూ కలిసిమెలిసి ఉండాలని 9వ రోజు తీర్థ ప్రసాదం స్వీకరించి వినాయకుని నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు పుచ్చుకోవాలని విజయవంతం చేయాలని అని కోరారు

# మెదక్ జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈగా శంకర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. బీ మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ (ట్రాన్స్‌కో) సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా శంకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మెదక్‌లో ఎస్ఈగా విధులు నిర్వహించిన జానకీరాములు ఉద్యోగ విరమణ చేయగా ఆయన స్థానంలో శంకర్‌ను బదిలీ చేయగా ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఈ శంకర్‌ను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం యూనియన్ నాయకులు ఓరం సత్యనారాయణ, ఉప్పర నర్సింగ్, అశోక్, రమేష్, రాజేశ్వర్, నాగరాజు, శేఖర్, శ్రీకాంత్, చంద్రమౌళి, కనకయ్య , రత్నం, రాములు , బాలకృష్ణ తదితరులు కలిసి పూలమాలతో సన్మానించారు. అనంతరం ఎస్?ఈ శంకర్ మాట్లాడుతూ... మెదక్ జిల్లాలో పని చేయడం ఎంతో ఆనందంగా ఉందని... ప్రజలకు, ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని... ఎవరైనా తమ సమస్యలు ఉంటే తనకు నేరుగా తెలియజేవచ్చని పేర్కొన్నారు.

# రాజి మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలి

- నేషనల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి
- ఈనెల -28 తేదీన నేషనల్ లోక్ అదాలత్ మెదక్, కోర్టు ప్రాంగణాలలో నిర్వహణ.
- ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా న్యాయవాదులు సహకరించాలి.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి బీ రాజి మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలి. నేషనల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి. ఈనెల -28 తేదీన నేషనల్ లోక్ అదాలత్ మెదక్, కోర్టు ప్రాంగణాలలో నిర్వహించడం. ఛైర్పర్సన్ కమ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్ లక్ష్మీ శారద అన్నారు గురువారం నాడు కోర్టు ప్రాంగణము, మెదక్ లో ఇన్సూరెన్సు స్టాండింగ్ కౌన్సిల్స్, బ్యాంకు, చిట్ఫండ్స్ కౌన్సిల్స్ మరియు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ మెంబర్స్ తో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద మాట్లాడుతూ నేషనల్ లోక్ అదాలత్ తేది: 28.09.2024 రోజున జిల్లా కోర్ట్ ప్రాంగణం, మెదక్ నందు మరియు నర్సాపూర్ కోర్టు నందు నిర్వహించబడును అని ఇట్టి లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులను పరిష్కరించుకునే విధంగా న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సదావకాశాన్ని ప్రజలు మరియు కక్షిదారులు వినియోగించుకుని ఎక్కువ మొత్తంలో కేసులను రాజీ కుదుర్చుకోవాలని మరియు ఇట్టి నేషనల్ లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి సమావేశంలో . జితేందర్ , సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్‌బీ మరియు ఇన్సూరెన్సు స్టాండింగ్ కౌన్సిల్స్‌బీ చిట్ఫండ్స్ కౌన్సిల్స్‌బీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ మెంబర్స్‌బీ అడ్వకేట్స్‌బీ ప్యానల్ లాయర్స్‌బీ రిటైనర్ లాయర్స్ మరియు ఇతర న్యాయవాదులుబీ కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యుత్ శాఖ కలిసిన 1104 యూనియన్ సభ్యులు

రామాయంపేట మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ మెదక్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన శంకర్,ను బుధవారం 1104 తూప్రాన్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ 1104 యూనియన్ సభ్యులు ప్రసాద్, వేణు,చందు, బైరం రమేష్,తిరుపతి, పడుచూరి రాజు, సంజీవ్,దేవుని రాజేష్,పాల్గొన్నారు.



## ఆడబిడ్డలకు ఆర్థిక సాయం అందించిన ప్రముఖులు



రామయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట వినాయక ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో గురువారం తల్లిదండ్రుల కోల్పోయిన ఆడపిల్లలకు 11వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అలాగే ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్ ఇద్దరి ఆడకూతుళ్ల పేర్ల మీద 10 వేలు ఫిక్స్ డిపాజిట్ చేసిన చెక్కును వారికి అందించారు. వారి ఉన్నత చదువుల కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, చాకలి బాబు మావురం రాజు, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,నాయిని లక్ష్మణ్,వినయ్ గౌడ్, మావురం బొట్టు రాజు,నవీన్ గౌడ్, నగేష్, మాజీ ఎంపిటిసి బాల్రెడ్డి,ధనంజయ,చల్మేటి శివప్రసాద్,రాజు నాయక్,నరేందర్ నాయక్,బాబు నాయక్,దన్ రాజునాయక్,తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెదక్ పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**వినాయక చవితి సందర్భంగా స్తంభాలు, వైర్లు, పలు మరమ్మతులు**
**మెదక్ ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్‌బాబు**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : వినాయక చవితి పండగ, నిమజ్జనోత్సవం నేపథ్యంలో విద్యుత్తు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా స్తంభాల మార్పు, వైర్లు, ఇతర పలు మరమ్మతు పనులుచేపట్టనున్నందున మెదక్ పట్టణంలోని పిల్‌దిడ్డి, పాత గ్రంథాలయం, గర్ల్స్ హై స్కూల్ ప్రాంతం, కోలిగడ్డ, బుస్సగడ్డ, అరబ్‌గల్లీ, ఖిల్లా ప్రాంతంతో పాటు హరిత హోటల్ తదితర ప్రాంతాల పరిధిలో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని , పట్టణ ఏఈ జావేద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తీసుకువచ్చే సమయంలో నిర్వాహకులకు ముందస్తు జాగ్రత్తగా ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు తలెత్తకుండా స్తంభాలు మార్చడంతో పాటు వైర్లు ఇతర పలు పనులు చేపట్టడం వల్ల శుక్రవారం ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈ విషయంలో ప్రజలు సహకరించాలని ఏడీఈ మోహన్ బాబు, ఏఈ జావేద్ కోరారు.

# కందుకూరు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా సురసాని విఠల్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 12): లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు 18 వ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. మండల కేంద్రం టంకరి రామ్‌రెడ్డి పంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కార్యదర్శిగా తీగల జగదీశ్వర్‌రెడ్డి, కోశాధికారిగా కంచకూరి వేంకటేశ్వర్లు గుప్తాలను పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ ఎస్.రాధాకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కందుకూరు క్లబ్ తరుపున వచ్చే సంవత్సరం డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డి జిల్లా గవర్నర్‌గా అవుతన్నందున కందుకూరు క్లబ్ బాధ్యత మరింత పెరిగిందన్నారు.కందుకూరు క్లబ్ సభ్యులు వచ్చే విద్యా సంవత్సరం సమిష్టిగా కృషి చేసి జిల్లాన పాలించడంలో మహేంద్రకుమార్‌రెడ్డికి సహకరించాలని సూచించారు. డాక్టర్ మహేంద్రకుమార్ రెడ్డి మాట్లాడుతూ...కందుకూరు క్లబ్ నుండి గవర్నర్ స్థాయికి ఎదగడంలో సహకరించిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన క్లబ్ అధ్యక్షుడు విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. తనకు అప్పజెప్పిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, మహేంద్రకుమార్‌రెడ్డిని గవర్నర్‌గా విజయవంతంగా పని చేయడానికి క్లబ్ సభ్యులను సమిష్టిగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. రీజన్ చైర్మన్ తెప్ప శ్రీనివాస్, జోన్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ.. కందుకూరు లయన్స్ క్లబ్‌కు మంచి భవిషత్ ఉందని అన్నారు. రీజియన్ చైర్మన్ ఐనవోలు మహేందర్‌రెడ్డి,సెక్రటరీ ఇమ్మడి బుచ్చయ్య, ఆమనుగల్లు క్లబ్ అధ్యక్షుడు, పి.లక్ష్మారెడ్డి, జిల్లాలగూడ చార్టర్‌అధ్యక్షుడు ఎస్.సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డిలు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాళ్ల అంజయ్య, ఎస్.వెంకటారంగారెడ్డి, బీఆర్. రామ్‌రెడ్డి, బైరు కొండల్‌రెడ్డి, టంకరి కేశవరెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, గుంద్ర సుధాకర్‌రెడ్డి, తాళ్ల లింగం తదిలరులు పాల్గొన్నారు.

# మండలంలో బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసిన నాయకులు

**- కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయింది - బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి**






మొయినాబాద్ మేజర్ న్యూస్ : బిజెపి పార్టీ సభ్యత్వం నమోదు మండల ఇంచార్జ్ పల్లె శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వెంకటాపూర్, చాకలిగూడ, కేతిరెడ్డిపల్లి, గ్రామాలలో పర్యటించి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. నమోదు కార్యక్రమంలో స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ సన్వెల్లి ప్రభాకర్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో అత్యధిక పర్సంటేజ్ సభ్యత్వం మొయినాబాద్ లో ఉంటుందని, ధీమా వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసింది ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని వాటిని గ్రామాల్లోని ప్రజలకు తెలిసేలా ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న దేశ అభివృద్ధి విధానాలను తెలియజేస్తూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శ తూర్పు మాధవరెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ ఎస్ మల్లేష్, మాజీ ఎంపిటీసీ లక్ష్మణ్, గాండ్ల రవీందర్ , పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి , మోహన్ రెడ్డి వెంకటేష్ బీజేవైఎం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి బీజేకేఎం నాయకులు రాజశేఖర్ రెడ్డి, మల్లేష్ గౌడ్ గ్రామాల బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమ్మోరు తోట కాలనీలో అన్నదాన కార్యక్రమం

**- అన్నదానం నిర్వహించిన గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యులు - ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు - భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి - ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలి - అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..అన్నం పరబ్రహ్మ స్వరూపం**



యాచారం మేజర్ న్యూస్ (, సెప్టెంబర్12(. ): ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామం అమ్మోరు తోట కాలనీ ఆధ్వర్యంలో గత 19సంవత్సరాలుగా కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహిస్తుంటారు. నవరాత్రులు ఉత్సవాల భాగంగా ప్రతిష్టించిన గణనాథుడి మండపం వద్ద గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది .అనంతరం అన్నదానం చేశారు . అన్నదాన కార్యక్రమం నిర్వహించిన గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబానికి, పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు,మూడేడ్ల వెంకటరెడ్డికి శాలుతో కాలనీ వాసులు సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ అన్న ప్రసాదాన్ని గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్క ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం, క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలోనె్ర శ్రీశైలం,పొలమోని రామకృష్ణ,తెలగమల్ల నరసింహ,పంబాల ఇబ్రహీం,పెరుమళ్ళ యాదయ్య, భూపతి యాదయ్య,రామకృష్ణ, పెరుమల్ల విక్రమ్,శెట్టిమళ్ళ శ్రీకాంత్, తెలగమళ్ల యాదయ్య,ప్రశాంత్,కాలే యాదయ్య, పంబాల అంజయ్య,బిక్షపతి,యాదయ్య, శివాజీ,మరాఠి నర్సింహా,మహేందర్, బండి ఈశ్వర్,అలెగ్జాండర్,గుండె శుభాష్ ,పెరుమళ్ళ రాజు,వంశి,కర్ణకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్రీడలకు లార్డ్స్ విద్యార్థులు




బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 12): ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ పట్టణంలో జరిగే జూనియర్ బేస్బాల్ పోటీలకు జిల్లెలగూడ లార్డ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సంపత్ సందీప్ సుశాంత్ సాయి నితీష్ అక్షిత్ జిల్లా జట్లకు ఎంపికయ్యారని లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... చదువుతోపాటు విద్యార్థులు ఆటలలో కూడా రాణిస్తున్న విధానాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బైర్లా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... శారీరక ధృఢత్వం ఎంతో అవసరమని మంచి ఆరోగ్యం ఎన్నో రోగాలకు గురికాకుండా ఉంటామని అందుకు లార్డ్స్ పాఠశాల క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని స్కూలులో చెప్పే పాఠాలతో సమానంగా క్రీడా బోధనలు జరుగుతుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ ఎన్ మరియన్, పి వీ టి లవకుమార్, మానస, విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న చెరువు అలుగుకు శాంతి పూజలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12) : మండల పరిదిలోని పడకల్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం అప్పన్న చెరువు అలుగుకు శాంతి పూజలు, కట్ట మైసమ్మ దేవతకు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేయడం జరిగింది. ఈసందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సంవృద్ధిగా కురవడంతో చెరువులు అలుగు పారాయని, చెరువులు నిండడంతో భూగర్భ జలాలు పెరిగి పంటలు బాగపండుతాయన్నారు. ముదిరాజ్‌లు చెరువులల్లో చెపలు వలడంతో వారికి జీవనోపాది లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పడకల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజమోని శివానంద్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నూకం అంజయ్య ముదిరాజ్, కార్యదర్శి సాల రాము ముదిరాజ్, మత్స్య సంఘం అధ్యక్షులు నూకం శేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు రాజమోని రాములు ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు నూకం కుమార్ ముదిరాజ్, గౌరవ పెద్దలు రాజమోని పెద్ద రాములు ముదిరాజ్, నూకం క్రిష్ణయ్య ముదిరాజ్, ఉప్పనమోని యాదయ్య ముదిరాజ్ముదిరాజ్, రాజమోని శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గోన్నారు.

# కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండించిన షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడాన్ని జల్ పల్లి మున్సిపాలిటి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామిద్ ఖండించారు. పాడి కౌశిక్ రెడ్డి పై దాడి కాంగ్రెస్ నేతల దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. ఎర్ర కుంట లోని తన కార్యాలయం లో మీడియా తో మాట్లాడుతూ. కాంగ్రెస్ గుండాలు పక్కా ప్రణాళికతోనే కౌశిక్ రెడ్డిపై దాడి చేశారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై జరిగిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రశ్నించే వారిపై దాడులు చేయడమా ?గుండాలతో ఒక ప్రజా ప్రతినిధి పోలీస్ ల సమక్ష్యంలో ఎమ్మెల్యే పై దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం ఇదేనా ప్రజా పాలనా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో శాంతియుతంగా ఉంటున్నా బిఆర్ఎస్ కార్యకర్తలను,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చ గొట్టుతున్నారని, మా సహనాన్ని బలహీనతగా భావించవద్దని మరోసారి కాంగ్రెస్ పార్టీ పై తెలంగాణ ఉద్యమంను తలపించేలా ఉద్యమం చేయాల్సివాస్తుందన్నారు. కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలనీ,ప్రేక్షక పాత్ర పోషించిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడాన్ని జల్ పల్లి మున్సిపాలిటి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామిద్ ఖండించారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

### ● మాజీ ఎమ్మెల్యే ఆనంద్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12)ః కాంగ్రెస్ గుండాలు కౌశిక్ రెడ్డి ఇంటిపై రాళ్లు, కోడి గుడ్లతో దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే గాంధీని అతడి అనుచరులను కౌశిక్ రెడ్డి ఇంటి మీదకి వదిలి కౌశిక్ రెడ్డిని మాత్రం హౌస్ అరెస్ట్ చెయ్యటం ఏంటని ప్రశ్నించారు. హౌస్ అరెస్ట్‌లో ఉన్న కౌశిక్ రెడ్డి మీదకి కాంగ్రెస్ గుండాలు వెళ్ళటం గేట్లు, గోడ దూకి మరి దాడికి పాల్పడటం విచారకర విషయం అన్నారు. ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని దాడి చేసిన గాంధీని, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



రికార్డులను పరిశీలిస్తున్న తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 12): కొడంగల్ తహసీల్దార్ కార్యాలయాన్ని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి సంబంధించిన వివరాలను తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో అడిగి తెలుసుకున్నారు. కార్యాలయాన్ని మొత్తం కలియ తిరుగుతూ సిబ్బందితో మాట్లాడారు. భద్రపర్చిన రికార్డులు, రిజిస్ట్రేషన్ గదిని పరిశీలించారు. రికార్డులను జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ధరణి ప్రక్రియ సక్రమంగా జరపాలన్నారు. ధరణి మోడ్యూల్‌లో ఉన్న అన్నీ రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని సూచిం చారు. ధరణి దరఖాస్తుల పరిష్కారం, రిజిస్ట్రేషన్‌లను పరిశీలించారు. విద్యార్థుల కు కావాల్సిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

### ● కెఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ః
చౌడాపూర్ మండల పరిధిలోని మంది పాల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కోస్గి మాసయ్య అనారోగ్యంతో గురువారం రోజు ఉదయం 9 గంటలకు మరణించారు. ఇట్టి విషయాన్ని ట్రస్ట్ సభ్యులు కెఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డికి తెలియపరచడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మాసయ్య అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా ట్రస్ట్ సభ్యుల ద్వారా రూ. 5 వేలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మఠం రాజశేఖర్, పరిగి అశోక్, మొగులయ్య, చెన్నయ్య, వెంకటయ్య, కేశవులు, శివకుమార్, విజయ్ కుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బెలిదె రమేష్ గుప్తా

### ● 110 ఓట్ల మెజారిటీతో గెలుపు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ః మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బెలిదె రమేష్ గుప్తా భారీ మెజార్టీతో గెలుపొందారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం జగదీర్ గుట్టలో ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా మహాసభలో ఉన్న 239 ఓట్లకు గాను 218 సభ్యులు ఓటింగ్ లో పాల్గొన్నారు. అధ్యక్ష బరిలో బెలిదె రమేష్ గుప్తా, రేబల్లి శ్రీనివాస్ గుప్తాలు పోటీలో నిలిచారు. రేబల్లి శ్రీనివాస గుప్తా పై 110 ఓట్ల భారీ మెజార్టీతో కీసర గ్రామ నివాసి బెలిదె రమేష్ గుప్తా ఘన విజయం సాధించారు. బెలిదె రమేష్ గుప్తా కు 164 ఓట్లు, రేబల్లి శ్రీనివాస్ కు 54 ఓట్లు వచ్చాయి. తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని బెలిదె రమేష్ గుప్తా అన్నారు.

## 18 నుంచి ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ పరీక్షలు

### ● మేడ్చల్ జిల్లా డీ.ఈ.ఓ ఐ.విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా విద్యా విభాగం డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ) ద్వితీయ సంవత్సరం థీయరీ పరీక్షలనుఈ నెల 18 నుండి 24 వరకు నిర్వహించనున్నట్టు డీఈఓ ఐ.విజయ కుమారి తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయన్నారు. ఘటకేసర్ మండలం లోని ప్రభుత్వ ఉన్నత (బాలికల) పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. వివరాలకుపరీక్ష సహాయాధికారి పాపిరెడ్డిని సంప్రదించాలని ఆమె సూచించారు.

## బ్రాహ్మణవాడ కాలనీలో 160 గ్రాముల గంజాయి పట్టివేత

### ● అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి



పట్టుబడ్డ గంజాయి అమ్ముతున్న వ్యక్తి వినోద్ కుమార్

పరిగి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12)ః పరిగి పట్టణంలో బ్రాహ్మణవాడ వీధిలో గంజాయి నిల్వలు ఉన్నాయని విశ్వసనీయమైన సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బృందం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో వి. వినోద్ కుమార్ (27) ఇంట్లో సోదాలు నిర్వహించగ 160 గ్రాముల ఎండు గంజాయి లభించిందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఇట్టి వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ బి.ప్రేమ్ కుమార్ రెడ్డి మరియు వారి యొక్క సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంతు, శివ ప్రసాద్,రవి కిరణ్ పాల్గొన్నారు.

## తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

### ● ధైర్యం కల్పించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



బాల్ రెడ్డినీ పరామర్శించిన ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ః తాండూ రు మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డినీ గురువారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరామర్శించారు. హైదరబాద్ నగరంలోని హైటెక్ సిటీలో గల యశోద హాస్పిటల్‌లా చికిత్స పొందుతున్న బాల్ రెడ్డి దగ్గరకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి పరామర్శించారు. స్టోన్ ప్రాబ్లం రావడంతో ఆస్పత్రిలో చేరినట్లు తెలిసింది బాల్ రెడ్డికి మెరుగైన చికిత్స అందించాలి అని డాక్టర్స్‌ను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరారు అక్కడనే ఉన్నా బాల్ రెడ్డి సతీమణి ఇన నీరజ బాల్ రెడ్డికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ధైరం కల్పించారు. చిన్న సమస్య కావడంతో బాల్ రెడ్డి ఆరోగ్యం మెరుగుపడినట్లు వైద్యులు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీని అందించిన ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి



యాలాల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)ః మండలం పరిధిలోని అచ్చుతాపూర్ గ్రామానికి చెందిన డి.ఎల్లమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం రూ.3,00,000 ఎల్‌ఓసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సి రెడ్డి, మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,అమర్నాథ్ తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారునికి సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కు అందజేత

### ● చౌడాపూర్ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్



చెక్కును అందజేస్తున్న మండల అధ్యక్షులు అశోక్ కుమార్

చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ః
పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన చెక్కల లక్ష్మికి సీఎం రిలీఫ్ పండు కింద మంజూరైన చెక్కును తాను అందుబాటులో లేకపోవడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్, కాంగ్రెస్ మండల నాయకుల ఆధ్వర్యంలో బాధితురాలికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాము, మండల ఉపాధ్యక్షులు నరసింహ నాయక్, చందర్, శరత్ కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కృషి

: జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : పత్తి పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలుజిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ తెలిపారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పత్తి పంటలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు గురువారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కృషి విజ్ఞానం కేంద్రం శాస్త్రవేత్తలతో కలిసి సంయుక్త క్షేత్ర పర్యటన చేయడం జరిగిందని గోవింద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌడిపల్లి మండలం తునికి గ్రామంలో ప్రత్తి మరియు వరి పంట క్షేత్రాలను పరిశీలించడం జరిగింది గత వారంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వివిధ పంటల్లో చీడపీడలు ఎక్కువ స్థాయిలో సోకే అవకాశమున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ మరియు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో కలిసి సంయుక్తంగా క్షేత్ర పర్యటనలు జరిపి రైతులకు వరి మరియు ప్రత్తి పంటలు సోకేటువంటి చీడపీడల గూర్చి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత వాతావరణం చీడపీడల సోకడానికి అనుకూలంగా ఉన్న నేపథ్యంలో రైతులు మోతాదు మించి యూరియా వాడకం చేయవద్దని ఎక్కువ మోతాదులో యూరియా వాడకం వల్ల చీడపీడల ఉధృతి ఎక్కువ అవుతుందని సిఫార్సు మేరకే ఎరువుల వాడకం చేయాలని యూరియాతో పాటుగా పొటాష్ కూడా కలిపి వాడుకుంటే మొక్కకు రోగని శక్తి పెరుగుతుందని అన్నారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీ రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుత వరి పంట లో బ్యాక్టీరియా ఎండు తెగులు సోకే అవకాశం ఉన్నందున ప్రారంభ దశలో గుర్తించినట్లయితే దీన్ని నివారించవచ్చని దీని నివారణ కోసం 19-19-19 ఎకరాకు 1000 గ్రాములు మరియు అగ్రిమైసిన్ ఎకరాకు 40 గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని ఎక్కడైనా కాండం తొలుచు పురుగు గమనించినట్లయితే ప్రారంభ దశలో కార్టఫ్ హైడ్రో క్లోరైడ్ గుళికలను 5-8 కేజీలు, లేదా క్లోరంత్రోనిలిప్రోలు నాలుగు కేజీలు, లేదా పిప్రో నిల్ గుళికలను నాలుగు కేజీలు చల్లుకోవాలని సూచించారు.

లేటుగా నాటు వరి పంట వేసిన క్షేత్రాలలో ఉల్లికోడు ఉధృతి ఎక్కువగా ఉంది దీన్ని ప్రారంభ దశలో గుర్తించినట్లయితే కార్బోఫ్యురాన్ గుళికలను ఎకరాకు 10 కేజీలు వేసుకోవాలి లేదా తర్వాత దశలో గమనించినట్లయితే ప్రోఫైనోపాస్ లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేసుకుంటే కొంతవరకు దీని ఉధృతి తగ్గించవచ్చు ప్రత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించడం జరిగింది వీటి నివారణకు ప్రారంభ దశలో 1500 పి పి యం వేప నూనెను లీటర్ నీటికి ఐదు మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేసుకోవాలి, పిప్రో నిల్ రెండు మిల్లీలీటర్ లీటర్ నీటికి, ఎసిటమాప్రిడ్ 0.2 గ్రాములు లీటర్ నీటికి కలిపి,ఫ్లునికా మైడ్ 0.3 గ్రాములు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లయితే మంచి ఫలితం ఉంటుందన్నారు.రసం పీల్చే పురుగుల ఉధృతి తగ్గించడానికి పసుపు మరియు నీలం మరియు తెలుపు రంగు జిగురొట్టలను ఎకరాకు 15 నుండి 20 వరకు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌడిపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి పుణ్యవతి మండల వ్యవసాయ అధికారులు స్వప్న మరియు రాజ నారాయణ మరియు రైతులు పాల్గొన్నారు.

# పోషణ మాసం.. ఆరోగ్య రక్షనే లక్ష్యం

సిడిపిఓ పద్మలత.



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇందుకోసం ఏటా పోషణ అభియాన్ పేరిట మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ అల్లాదుర్గ ప్రాజెక్టు సిడిపిఓ పద్మలత అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని రామోజీ పల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాస కార్యక్రమంలో పాల్గొని గర్భిని బాలింతల నిర్దేశించి మాట్లాడారు.. సెప్టెంబర్ మొదటివారం నుంచి చివరి వారం వరకు ఈ పోషణ కార్యక్రమం కొనసాగుతుందని గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడీ కేంద్రాలలో వివరిస్తారని తెలిపారు.. ఈ పోషణ మాసం సందర్భంగా చిన్నారులకు అన్నప్రసాన్న సీమంతాలు అక్షరాభ్యాసం గర్భిణీ నమోదు నమోదు పాటు వైద్య శిబిరాలు నిర్వహించి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.. సూపర్వైజర్ పుష్పలత.. ఐసిడిఎస్ సిబ్బంది వెంకట్.. అన్నారం అంగన్వాడీ టీచర్ విజయనిర్మల గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# ఎరువుల డీలర్లకు శిక్షణ కార్యక్రమం పూర్తి. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ హైదరాబాద్ మరియు వ్యవసాయ శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పధక పంపిణీ దారుల డిప్లమో కోర్సులో భాగంగా 48 వారాలపాటు శిక్షణ తరగతులు నిర్వహించి శిక్షణలో నేర్చుకున్నటువంటి అంశాల మీద నేడు తుది పరీక్ష కృషి వ్జిన కేంద్రం తునికి కౌడిపల్లి నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవింద్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తన మరియు పురుగు మందులు అమ్మేటువంటి డీలర్లు వ్యవసాయంలోని విత్తన దశ నుండి పంటకోత వరకు వివిధ దశల్లో వివిధ పంటల్లో చీడపీడ నివారణకు ఉపయోగించు పురుగు మరియు తెగుళ్ల మందుల మోతాదు తో పాటు ఏ విధంగా వాడాలో ఈ శిక్షణ కాలంలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో తమ షాపుల వద్దకు వచ్చేటువంటి రైతులకు తర్ఫీదు ఇచ్చే విధంగా విత్తన డీలర్లకు ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. శిక్షణానంతరం సర్టిఫికెట్ జారీ చేయబడుతుందని, రైతులు మోతాదుకు మించి పురుగు మందులు ఎరువులు వాడడం వల్ల రైతుల పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటుగా వాతావరణము నీరు కాలుష్యం అవడంతో పాటు పిచికారి చేసేటువంటి రైతుకు పలు ఆరోగ్య సమస్యలు తలెత్తున నేపథ్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిత్యం రైతులు క్షేత్రస్థాయిలో విత్తన మరియు పురుగుమందుల కోసం డీలర్ల ను సంప్రదిస్తున్న నేపథ్యంలో పురుగుమందుల వ్యవసాయ రంగంలో వస్తున్నటువంటి వివిధ సాంకేతిక పద్ధతులను విత్తనం నుండి పంట కోత వరకు వివిధ దశల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి ఎరువుల డీలర్లకు 48 వారాలపాటు శిక్షణ ఇచ్చి వారికి పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుంది ఇది కేవలం ఎరువులు పురుగుమందుల డీలర్ల కే కాకుండా యువ రైతులకు కూడా సువర్ణ అవకాశం ఈ డిప్లమో కోర్సు చేసిన యువ రైతులకు సర్టిఫికెట్ పొందే అవకాశం ఉంది ఈ సర్టిఫికేట్ ఆధారంగా ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాలను నెలకొల్పుకొని గ్రామస్థాయిలో ఆర్థిక అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శిల్ప మేనేజ్ కన్సల్టెంట్, శ్రీ మతి సుధారాణి, సహాయ వ్యవసాయ సంచాలకులు ,సుమతి వ్యవసాయ అధికారి రాష్ట్ర శిక్షణ కార్యాలయం , పుణ్య వతి కౌడిపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు , మండల వ్యవసాయ అధికారులు స్వప్న, రాజ్ నారాయణ, డైసీ ఫెసిలిటేటర్లు అమరేశ్ కుమార్ ,నరేంద్ర ఎరువుల డీలర్ల లు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన బిల్లం పుష్మమ్మకు,సీఎం ఆర్ ఎఫ్,చెక్కుద్వారా 36.000, వేల,రూపాయలు,మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు,ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు ఈ,కార్యక్రమంలో, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బిల్లం మహేందర్ రెడ్డి,ద్యాగాల రాజు,ద్యాగాల కుమార్, కాట్రియాల రాజు,మద్ది శ్యామ్ చింతం జగదీష్,కట్ట చెంద్రం, గాండ్ల శంకర్,కాట్రియాల శేఖర్,ద్యాగాల,సిద్దారంలు, మంగలి మల్లేశం నాయకులు కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ గారికి సన్మానం

ఎస్సీ ఎస్టీ మెదక్ సర్కిల్ అధ్యక్షుడు పంబాల శ్రీనివాస్..



రామాయపేట మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ మెదక్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన శంకర్,ను బుధవారం ఎస్సీ ఎస్టీ మెదక్ సర్కిల్ అధ్యక్షుడు పంబాల శ్రీనివాస్ కార్యదర్శులు సంగయ్య ఏఈ పెంటయ్య నాయక్ సుమంత్ యేసు శ్రీనివాస్ మద్దూరి రాజు స్వామి కుమార్ రత్నయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక కథనానికి స్పందన

# కొండ చరియలు... తొలగింపు..!



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ అవుటర్ సర్వీస్ రోడ్డు పక్కన భారీ వర్షాలకు ఫుట్ పాత్ పై కొండ చరియలు విరిగిపడిన సూర్య దినపత్రిక కథనానికి హుడా పెట్రోలింగ్ బృందం స్పందించారు. ఈ మేరకు గురువారం ఉదయం ఫుట్పాత్ పై విరిగిపడ్డ కొండ చరియలు మట్టి పేల్లలను తొలగించి మార్నింగ్ వాకర్స్ కు, స్థానికులకు ఇబ్బందులను తొలగించారు.